ఏటిగడ్డతండా వద్ద ఫిల్టర్ బెడ్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు

అవసరమైతే ఫిల్టర్‌బెడ్ నీటిని వాడుకోవాలి

మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, జనవరి 25 : రానున్న వేసవిలో మిషన్ భగీరథ నీటితోపాటు అవసరమైతే ఏటిగడ్డతండా ఫిల్టర్‌బెడ్ నీటిని వాడుకోవాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మున్సిపాలిటీ శివారులోని ఏటిగడ్డతండా సమీపంలోని మున్నేరు వాగు వద్ద ఫిల్టర్‌బెడ్‌ను ఫ్లోర్ లీడర్లు, కౌన్సిలర్లు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పైపులైన్ల ద్వారా వేసవిలో నీటిని సరఫరా చేయడంతోపాటు అత్యవసరమైతే ఏటిగడ్డతండా వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ వాటర్‌ను వినియోగించుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పట్టణ ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందిరాకుండా చూడాలన్నారు. అవసరమైన చోట మోటర్లను వినియోగించాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, డీఈ ఉపేందర్, ఫ్లోర్‌లీడర్లు చిట్యాల జనార్దన్, సూర్నపు సోమయ్య, వెన్నం లక్ష్మారెడ్డి, మార్నేని వెంకన్న, ఏఈ సురేశ్, కౌన్సిలర్లు బానోత్ పద్మాసీతారామ్‌నాయక్, దండెబోయిన వెంకన్న, పోతరాజు రాజు, డౌలాగర్ స్వాతీశంకర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి

తొర్రూరు, జనవరి 25 : ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయుడు ఎం బుచ్చయ్య సూచించారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారితో గురువారం మండలంలోని చెర్లపాలెం ఉన్నత పాఠశాలలో 110 మంది విద్యార్థులకు రూ. 50 వేల విలువ చేసే దుప్పట్లు, గిఫ్ట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. విద్యార్థుల యొక్క ఉన్నతికి దోహదపడుతాయని, ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సొసైటీ సభ్యుడు వేణు మాట్లాడుతూ అర్హులైన పేదలకు సొసైటీ చైర్మన్ జాకోట్ సేవ చేయడానికి ముందుంటారని తెలిపారు. ఉపాధ్యాయులు యాకూబ్ అలీ, సబియాభాను, రవీందర్, జయపాల్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, కరుణాకర్‌రెడ్డి, నర్మదా, పద్మావతి పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు అందజేస్తున్న హెచ్ఎం బుచ్చయ్య, సంస్థ ప్రతినిధులు

నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకోవాలి

కేసముద్రం, జనవరి 25 : సీఎంఆర్ విధానంలో నిబంధనలు పాటించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వానికి నష్టం కలుగకుండా చూడాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. గతేడాది వానకాలం, యాసంగిలో కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సీఎంఆర్ విధానం ద్వారా ప్రభుత్వం మిల్లులకు అప్పగించగా, వాటిని బియ్యంగా మార్చి ఇవ్వాల్సిన మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కొంతమంది మిల్లర్లు ధాన్యం బయటికి అమ్ముకున్నారని, ధాన్యం నిల్వలపై విచారణ జరిపించాలని కోరారు. ప్రభుత్వానికి బియ్యం అప్పగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మిల్లర్లను గుర్తించి బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. రేషన్ బియ్యం రీసైక్లింగ్‌కు పాల్పడుతున్నారని, వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ దుకాణాలా ద్వారా అందిస్తున్న పీడీఎస్ బియ్యంపై క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు.

30 నుంచి మిర్చి కొనుగోళ్లు

కేసముద్రం, జనవరి 25: మార్కెట్‌లో ఈ నెల 30 నుంచి మిర్చి కొనుగోళ్లు చేపడుతామని కార్యదర్శి అమర లింగేశ్వరరావు తెలిపారు. మార్కెట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పాత విధానంలో మిర్చి కొనుగోళ్లు చేపడుతామన్నారు. రైతులు నాణ్యమైన మిర్చిని విక్రయానికి తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలన్నారు. ఈ సమావేశంలో రైతులు బొబ్బాల యాకూబ్‌రెడ్డి, గంట దామోదర్‌రెడ్డి, మార్తినేని పాపారావు, పోలెపల్లి చెన్నారెడ్డి, చాగంటి శ్రీనివాస్, మద్ది శ్రీనివాస్, పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, వ్యాపారులు శ్రీరాం కిరణ్, గార్లపాటి ప్రమోదర్‌కుమార్, చిదురాల వసంతరావు, సందీప్, సట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అమర లింగేశ్వరరావు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOTS FOR SALE

HOUSE FOR SALE

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ :1 - సింగిల్ బెడ్ రూం & 1- డబుల్ బెడ్‌రూం, 1st ఫ్లోర్ 2-పోర్షన్స్, డబుల్‌బెడ్ రూమ్, పెంట్‌హౌస్ 1 - డబుల్ బెడ్‌రూం, పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్‌ఫ్లోర్ 1 కార్ & 3 బైక్స్, సెల్ : 9704643450/9652979107 KMM-10571

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ విత్ పార్కింగ్, 3- కార్స్ పార్కింగ్ & 10 బైక్స్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ 2 డబుల్ బెడ్ రూమ్స్, 1st ఫ్లోర్ - 3 డబుల్ బెడ్‌రూమ్స్, IInd ఫ్లోర్ -3 డబుల్ బెడ్‌రూమ్స్ సెల్ : 9704643450/9652979107 KMM-10570

★ అతి తక్కువ ధరలో ప్లాట్లు.. 121 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/- యాదగిరి గుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు) స్పాట్ రిజి॥-100% వాస్తు, ఫెన్సింగ్, గేటు, సెక్యూరిటి కలదు. సెల్: 9030769178 NTW-323116

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618 9182777213

WARANAGAL 9182777556 9182777557 9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565

ఓటు ఎంతో శక్తివంతమైనది..

- అర్హులందరూ వినియోగించుకోవాలి
- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, జనవరి 25 : ఓటు ఎంతో శక్తివంతమైందని, అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకొని నవ సమాజాన్ని నిర్మించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ వయోవృద్ధులు, దివ్యాంగులతో కలిసి 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కును అతి శక్తివంతమైన ఆయుధంగా వినియోగించాలన్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వం సులభమైన మార్గాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. ఎన్నికలను సజావుగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఓటర్ల జాబితా తయారు చేయాలని, అందుకు ఓటర్లు సహకరించాలని కోరారు. అనంతరం ఓటుహక్కు విశిష్టతపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. 18ఏళ్లు నిండిన యువ ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులను అందజేశారు. నిష్పక్షపాతంగా ప్రతి ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్న వృద్ధులకు పూలదండలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వత్సవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్, డీఆర్డీవో సన్యాసయ్య, ఎలక్షన్ విభాగం అధికారులు పవన్ పాల్గొన్నారు.



మహబూబాబాద్: వృద్ధులను సన్మానిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

తొర్రూరులో ర్యాలీ తీస్తున్న తహసీల్దార్ వినోద్‌కుమార్

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకొనేలా ప్రోత్సహించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ రాజు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బీ వెంకటేశ్వర్లు, రత్నమాల, యుగేంధర్, బొంద్యాలు, రాజేందర్, సుమలత పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్: ఓటు వజ్రాయుధమని తహసీల్దార్ నాగభవాని అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం డోర్నకల్ రైల్వే స్టేషన్ నుంచి గాంధీసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. డోర్నకల్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సీనియర్ సీటిజన్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, డీటీ వీరన్న, ఏపీఎం శంకర్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు అన్వర్, నాగయ్య, నరేశ్, సంపత్, గురుస్వామి, వెంకటేశ్, నవీన్, లోకేశ్, సందీప్ పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం లాంటిది..

బయ్యారం: ఓటు వజ్రాయుధమని తహసీల్దార్ ఇమ్మానుయేల్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ముగ్గులు, క్రీడలు నిర్వహించారు. అనంతరం చాలా సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధుడిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీటీ రవి, ఏపీవో నర్సింహా పాల్గొన్నారు.

ఓటును వినియోగించుకోవాలి

గూడూరు : అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకొని, వినియోగించుకోవాలని తహసీల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్‌లో సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి కోమల, హెచ్ఎం చీర భిక్షపతి, ఆర్ఐ వెంకన్న, కార్యదర్శి భీమానాయక్ పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల: మండల కేంద్రంలోని జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధికారులు మండల కేంద్రంలో ర్యాలీ, నెహ్రూ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ స్వాతిబిందు, ఎంపీడీవో రవీందర్, ఏవో రామారావు, ప్రిన్సిపాల్‌గోవిందర్‌రావు,ఎంపీవో రజిని పాల్గొన్నారు.

గంగారంలో..

గంగారం: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గంగారం మండల కేంద్రంలోని విద్యార్థులు, అధికారులు కలిసి ర్యాలీ, మానవహారం చేపట్టారు. తహసీల్దార్ రాములు, ఎంపీడీవో అపర్ణ, డీటీ పద్మావతి, ఎంపీవో సత్యనారాయణ, ఉపాధ్యాయులు సూజాత, పద్మ పాల్గొన్నారు.

తొర్రూరులో..

తొర్రూరు: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ బీ వినోద్

డోర్నకల్‌లో..

కుమార్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య సూచించారు. గురువారం డివిజన్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, మున్సిపల్ కార్యాలయంలో నేషనల్ ఓటర్స్ డే నిర్వహించారు. అనంతరం ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతరం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనేలా దేశ నిర్మాణంలో భాగస్వాములయ్యేలా ప్రోత్సహించాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కమిషనర్ సరస్వతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస్‌రావు, ఏసీ రంజిత్, మేనేజర్ కట్ట స్వామి, శంకర్, జైసింగ్, అనిల్, హెల్త్ అసిస్టెంట్ రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవేందర్, ప్రభాకర్, రాము, రేణుక, వెంకన్న పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: ఎన్నికల్లో ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ వివేక్ సూచించారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ర్యాలీ తీశారు. ఎంపీడీవో భారతి, ఎంపీవో సోంలాల్, పీజీ హెచ్ఎం రామ్మోహన్‌రావు, ప్రిన్సిపాల్ అనంద్ బాబు, ఆర్ఐ సైదులు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యార్థులతో గురువారం ర్యాలీ తీయించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో విజయలక్ష్మి, ప్రభుత్వ పాఠశాలలో తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఎంపీవో అప్సర్‌పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు: ఓటు హక్కు వజ్రాయుధమని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీవో శేషాద్రి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సీనియర్ సిటి జన్లు సన్మానించారు. డీటీ తహసీల్దార్ తరంగిణి, సర్పంచ్ యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ వాణీ శ్రీనివాస్, ఏవో రవీందర్‌రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, హెచ్ఈవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రూ. 500 కోసం హత్య

వృద్ధురాలిని హతమార్చిన వృద్ధుడు

గూడూరు, జనవరి25: రూ. 500 కోసం హత్య చేసిన ఘటన గూడూరు మండలంలో గురువారం జరిగింది. మండలంలోని కోబల్ తండా గ్రామ శివారు మూడుగుడిసెల లైన్‌తండాకు చెందిన తేజావత్ ఈరమ్మ(58) తండాలో కూలీ పనులు చేస్తూ ఒంటరిగా నివసిస్తున్నది. ఆమె భర్త చనిపోగా, సంతానం లేరు. ఈరమ్మ తన ఇంటి పక్కనే ఉన్న వృద్ధుడు తేజావత్ స్వామికి రూ. ఐదు వందలను బదులుగా ఇచ్చింది. తన డబ్బును ఇవ్వాలని మూడు రోజుల నుంచి ఈరమ్మ స్వామిని అడుగుతూ గొడవ పెట్టింది. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఈరమ్మ గొంతునులిమి హత్య చేయబడింది. ఈ హత్యకు స్వామి కారణమని అనుమానం వ్యక్తం చేస్తూ తండావాసులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు ప్రాథమికంగా దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలి అక్క కుమారుడు స్వామిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దాడి ఘటనలో ఒకరికి మూడేళ్ల జైలు

నర్సింహులపేట, జనవరి 25: దాడి ఘటనలో ఒకరికి మూడేళ్ల జైలుశిక్షతోపాటు రూ.2వేల జరిమానాను గురువారం తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి సరిత విధించారు. ఎస్సై సతీశ్ కథనం ప్రకారం.. 2015లో జయపురానికి చెందిన నెలకుర్తి బచ్చిరెడ్డిపై అదే గ్రామానికి చెందిన నెలకుర్తి మోహన్‌రెడ్డి గోడ విషయంలో దాడి చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంతో మోహన్‌రెడ్డికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 2వేల జరిమానాను జడ్జి విధించారు. ముద్దాయికి శిక్షపడేలా చేసిన కోర్టు కానిస్టేబుల్ సత్యనారాయణను తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐసత్యనారాయణ, ఎస్సై సతీశ్ అభినందించారు.

పోక్సో కేసులో ఒకరికి..

దంతాలపల్లి, జనవరి 25 : పోక్సో కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు. నెల్లికుదురు మండలం బ్రాహ్మణకొత్తపల్లికి చెందిన యాకయ్యపై 2018లో అప్పటి ఎస్సై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. గురువారం విచారణ చేపట్టిన మహబుబాబాద్ కోర్టు జడ్జి చంద్రశేఖర్‌ప్రసాద్ యాకయ్యకు మూడేళ్లు జైలు, రూ.2వేల జరిమానా విధించారు.

ఆటో చోరీ నిందితుడి అరెస్టు

డోర్నకల్, జనవరి 25: ఆటో చోరీకి పాల్పడిన నిందితుడిని డోర్నకల్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సీఐ ఉపేందర్ కథనం ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ స్ట్రీట్‌కు చెందిన ఈ వీరస్వామి తన ఆటోను ఇంటి ఎదుట పార్కు చేయగా, ఈ నెల 21న రాత్రి అపహరించారు. వీరస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో గురువారం లింగాల క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై సంతోష్‌రావు సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేస్తుండగా ఒకరు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించారు. ఆటోను అపహరించినట్లు ఒప్పుకున్నాడు. ఖమ్మం జిల్లా శ్రీనివాసనగర్‌కు చెందిన షేక్ నవాబ్ మున్వర్‌గా గుర్తించి అరెస్టు చేశారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్సైని, కానిస్టేబుల్ సైదులు, రవిని ఉన్నతాధికారులు అభినందించారు.

'డ్రమ్ సీడర్'తో అధిక లాభాలు

మహబూబాబాద్ రూరల్, జనవరి 25 : వరిలో డ్రమ్ సీడర్ సాగు విధానం ద్వారా రైతులు అధిక లాభాలు పొందొచ్చని మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి సూచించారు. గురువారం ఆయన మండలంలోని గాంధీపురంలో డ్రమ్ సీడర్ సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారు పెంచి నాటు వేసే పద్ధతి ద్వారా ఆలస్యమవుతుందని, కూలీల కొరత ఉన్నప్పుడు డ్రమ్ సీడర్ విధానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కూలీల ద్వారా నాటు వేస్తే దూరం పెరిగి మొక్కల సాంద్రత తగ్గి దిగుబడి తక్కువగా వస్తుందన్నారు. డ్రమ్ సీడర్ ద్వారా సాంద్రత కచ్చితంగా ఉండి రైతులు మేలు జరుగుతుందన్నారు. ఈ విధానం ద్వారా పెట్టుబడులు తగ్గి రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గురుమూర్తి, సతీశ్, నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు డ్రమ్ సీడర్ సాగు చేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న ఏవో తిరుపతి రెడ్డి

కురవి: ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

బేస్‌బాల్ పోటీలకు రాజోలు విద్యార్థి

కురవి, జనవరి 25 : జాతీయ స్థాయి అండర్-14 పోటీలకు కురవి మండలం రాజోలు విద్యార్థి మాలోత్ లోకేశ్ ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం అల్ల రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం, పీఈటీ సునీల్ మాట్లాడుతూ గత డిసెంబర్ 23 నుంచి 25 వరకు తొర్రూరులో ఎన్‌వైఆర్‌ఆర్ గ్రౌండ్స్‌లో జరిగిన అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో లోకేశ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. 27 నుంచి వచ్చే నెల 3 వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కోర్బాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. విద్యార్థిని రాజోలు పాఠశాల ఉపాధ్యాయ బృందం దామోదర్, సురేశ్, లింగమూర్తి, రవికుమార్, రాజేశ్వరి, వీరభద్రమ్, వీరన్న, నజిమున్నీసా, అఫ్జల్, ప్రభాకర్, సర్పంచ్ మస్తాన్, ఎస్ఎంసీ చైర్మన్ సైదులు అభినందించారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థి ఎంపిక

పెద్దవంగర, జనవరి 25 : వ్యవసాయం అనే అంశంపై జిల్లాస్థాయి అన్‌లైన్ విధానంలో నిర్వహించిన విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న హేమంత్ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారని హెచ్ఎం బీ శ్రీనివాస్ గురువారం తెలిపారు. కాస్ట్ ఫర్‌టిలైజర్ డిస్పన్సర్ అనే ప్రాజెక్ట్‌లో గైడ్ టీచర్ శ్రీధర్ ఆధ్వర్యంలో హేమంత్ ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన హేమంత్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నెల్లికుదురు, జనవరి 25 : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఓ వ్యక్తి 10 బస్తాలో సుమారుగా 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గురువారం వాహనంలో తరలిస్తున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు రావిరాల బస్‌స్టేషన్ వద్ద వాహనాన్ని ఆపి బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పోలీసులను సంప్రదించగా విచారణ చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

ఎంపీపీ భూక్యా మౌనికపై అవిశ్వాసం

తీర్మానం నోటీస్‌ను ఆర్డీవోకు అందజేత

మహబూబాబాద్ రూరల్, జనవరి 25 : మహబూబాబాద్ ఎంపీపీ భూక్యా మౌనిక (బీఆర్ఎస్)పై ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానాన్ని గురువారం ఆర్డీవో అలివేలుకు అందజేశారు. మండలంలోని అయోధ్య గ్రామ ఎంపీటీసీ మిట్టకంటి రాంరెడ్డి (కాంగ్రెస్ పార్టీ) ఆధ్వర్యంలో 8మంది ఎంపీటీసీలు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఇందులో మాధవాపురం ఎంపీటీసీ ఇస్లావత్ నరేశ్, ఉత్తరతండా బానోత్ మంగీలాల్, వీఎస్ లక్ష్మీపురం తోట యాకాంబ్రం, మల్యాల బాదావత్ బద్రి, పర్వతగిరి భూక్యా రామచంద్రు, అమనగల్ ఎల్లి మల్లయ్య, జంగిలి కొండ కొండపల్లి రాంచంద్రమ్మ, సీత్లతండా వాంకుడోతు రోజా ఉన్నారు.

27న మండల స్థాయి చెకుముకి పరీక్ష

కురవి, జనవరి 25 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో 27న ఉదయం 10గంటలకు మండల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వహించనున్నట్లు మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ వెంపటి విజయ్ రాజ్, కురవి కన్వీనర్ వీరభద్రం తెలిపారు. మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలు, కేజీవీబీ, టీఎస్ఎంఎస్, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. మండల స్థాయికి ఎంపికైన 8,9,10 తరగతుల టాపర్స్ నుంచి ఇంగ్లిష్, తెలుగు మీడియాల వారీగా ఒక్కొక్కరిని పంపించాలన్నారు.

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం ముస్తాబైన జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం



విద్యుత్ కాంతుల్లో కలెక్టరేట్ భవన సముదాయం

పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్, జనవరి 25 : జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆదేశించారు. ఈమేరకు గురువారం బాంబ్, డాగ్‌స్క్వాడ్ సిబ్బంది జిల్లా కేంద్రంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్, ప్రధాన కూడళ్లలో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తుల సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ తనిఖీల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది రామయ్య, నగేశ్, యాకయ్య,డాగ్ హ్యాండ్లర్ మురళీ పాల్గొన్నారు.

అనాథ పిల్లలు అధైర్యపడొద్దు

మహబూబాబాద్ రూరల్, జనవరి 25 : తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు అధైర్యపడొద్దని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. జాతీయ బాలికా వారోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని జూనియర్ కళాశాలలో కేక్‌కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనాథ పిల్లలకు అన్ని రకాల అవసరాలను ప్రభ